# ప్రజా ఆధారిత స్వయం అంచనా విధానం

## నీటి వినియోగదారుల సంఘం



**ఆయకట్టు ప్రాంత అభివృద్ధి అథారిటీ (కాడా)**

జలసౌధ, ఎర్రమంజిల్, హైదరాబాదు - 500 082.

# స్వయం అంచనా విధానం ఎందుకు?

స్థానిక ప్రజల సంఘాలను అంటే నీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేయడం ద్వారా యాజమాన్యాన్ని వికేంద్రీకరించటం భాగస్వామ్య సాగునీటి యాజమాన్య వ్యవస్థ యొక్క ముఖ్య ఉద్దేశం. కేవలం శిక్షణల ద్వారానే కాక నీటి యాజమాన్యంలో కూడా వారిసామర్థ్యాలను పెంపొందించటంద్వారా సాగు నీటి సంఘాలను బలోపేతం చేయాలని కాడా, సాగునీటి ఆయకట్టు ప్రాంత అభివృద్ధి శాఖ అనుకుంటోంది. యాజమాన్యం, వనరుల సమీకరణ, ఆర్థిక వనరులు వంటి అంశాలలో ఈ సంఘాలను స్వావలంబన స్థాయికి చేర్చాలన్నది ముఖ్య లక్ష్యం. ఇటువంటి స్వయం సహాయక కార్యక్రమంలో క్రమం తప్పక జరిపే సమీక్షలు ఆలోచించుకోటానికి, అనుభవంనుంచి నేర్చుకోటానికి అవకాశం కల్పిస్తాయి. లక్ష్యం దిశగా ఎంతగా పురోగమించామో అంచనా వేసుకోవటానికి కూడా ఈసమీక్షలు ఉపయోగపడతాయి. సాధికారీకరణకు పర్యవేక్షణను ఒక పరికరంగా ఆంధ్రప్రదేశ్‌లో రెండవ దశ సంస్కరణలు ప్రాధాన్యతనిస్తున్నాయి. ఫలితంగా ప్రజా సంఘాలకు స్వయం అంచనా విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించాం.

## స్వయం అంచనా వల్ల ప్రయోజనాలు :

- తమ ప్రగతిని తామే అంచనా వేసుకోవడంలో బృంద సభ్యులకు తోడ్పడు తుంది.
- బృంద సభ్యులకు ఒక ఫెసిలిటేటివ్ పరికరంగా పనిచేస్తుంది.
- దిద్దుబాటు చర్యలను సభ్యులు స్వయంగా రూపొందించుకోవచ్చు.
- సాగునీటి సంఘాల సమావేశాలతోపాటు దీనిని కూడా చేపట్టవచ్చు.
- పూర్తి పర్యవేక్షణ & అంచనా విధానంలో ఇది ఒక అంశంగా ఉంటుంది.
- సభ్యులతో చైతన్యాన్ని పెంచుతుంది.

## సూచికలు రూపొందించటం:

సూచికల ఆధారంగా పర్యవేక్షణ, మూల్యాంకనలను చేపట్టడం అంతటా జరుగు తోంది. అయితే సరైన పర్యవేక్షణ, మూల్యాంకన వ్యవస్థను నెలకొల్పటంలో సరైన సూచికలను ఎంపిక చేయటంం ఎంతో కీలకం.ఏ అభివృద్ధి కార్యక్రమంలో నైనా గ్రామ ప్రజలు - ఇక్కడ రైతులు-వనరుల నుంచి సాధ్యమైనంత ఎక్కువఫ లితాలు రాబట్టుకోవడానికి ప్రాధాన్యతనిస్తారు. కాబట్టి గుర్తించిన సూటికలు పని తీరుకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తారు. కాబట్టి గుర్తించిన సూటికలు పనితీరుకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తాయి. ప్రజలు తామే ప్రామాణికాలను నిర్ధారించుకుని వాటిని సాధించుకోడానికి తామే కృషిచేసే స్వయం యాజమాన్య విధానానికి ఇది పెద్ద పీట వేస్తుంది. సాగునీటి సంఘసభ్యులు, యాజమాన్య కమిటీ సభ్యులతో చర్చలు జరిపి మంచి సంఘం అంటే ఏమిటో వారి అవగాహనను తెలుసుకుని సూచికలు రూపొందించే పని మొదలుపెట్టారు. అదే సమయంలో సాగునీటి, ఆయకట్టు ప్రాంతశాఖ సమగ్ర నీటి వనరుల యాజమాన్యాన్ని చేపట్టి పనితీరుకు కొన్ని ఖచ్చితమైన ప్రామాణికాలను నిర్ణయించింది. కాబట్టి అటు ప్రజలు, ఇటు ద్వితీయ స్థాయి పాత్రధారులు ఎంపిక చేసిన సూచికలను పొందుపరిచాం.

స్వయంగా అంచనా వేసుకోవడంలో ప్రతి సూచికకు ఒక బొమ్మ ఉండటం ఒక సృజనాత్మక విధానం. కాబట్టి ప్రతి సూచికకు ఒక బొమ్మను జతపరిచాం.

# సూచికల వర్గాలు, వాటి ప్రాముఖ్యత

| కీలకాంశాలు | సూచికల ప్రాముఖ్యత |
|---|---|
| **భాగస్వామ్యం, చర్చ** | నీరు అన్నది ఉమ్మడి వనరు. పాగునీటి వ్యవస్థ కాలువలు, పంపిణీ నెట్‌వర్క్ ద్వారా ఈ వనరుని మనకు అందచేస్తాయి. ఈ నెట్‌వర్క్ యాజమాన్యం, నిర్వహణలో స్థానిక ప్రజల అవసరాన్ని, ప్రాముఖ్యతని ప్రభుత్వం గుర్తించింది. కాబట్టే రాష్ట్రం ''ఆంధ్రప్రదేశ్ రైతుల ద్వారా సాగునీటి వ్యవస్థల యాజమాన్య చట్టాన్ని'' 1997లో చేసింది. దీనిద్వారా రైతులకు నీటి పారుదల వ్యవస్థ యొక్క రోజువారీ యాజమాన్య బాధ్యత లభించింది. తమ డిస్ట్రిబ్యూటరీ, మైనర్ కాలవను నిర్వహించుకుని సమర్థంగా పనిచేసుకునేలా చూసే బాధ్యత ఆయా సాగునీటి సంఘాలదే. నీటి అవసరాలను అంచనా వేయటం, క్రమం తప్పకుండా మరమ్మతులు చేసుకోవటం, సకాలంలో నీరు విడుదల చేయటం వంటి పనులకు అంతా కలిసి పనిచెయ్యాలి. దీనికోసం సాగునీటి సంఘం సభ్యులు, టిసి సభ్యులు నిరంతరం మాట్లాడుకుంటూ ఉండాలి. దీనివల్ల వివిధ సమస్యలు, వాటి పరిష్కారానికి మార్గాలు తెలుస్తాయి. కాబట్టి క్రమం తప్పకుండా కలిసి మాట్లాడుకుంటూ, సాగునీటి శాఖ సిబ్బందితో వార్షిక ప్రణాళిక రూపొందించి, అమలు చేద్దాం. |
| **పనితీరు** | ఆంధ్రప్రదేశ్ రైతుల ద్వారా సాగునీటి వ్యవస్థల యాజమాన్య చట్టం నీటి వనరుల యాజమాన్య బాధ్యతను ప్రజలకు అప్పగించింది. అందుబాటులో ఉన్న నీటి ద్వారా సాగునీటి సంఘ సభ్యులందరికీ మెరుగైన ఆర్థిక ప్రతిఫలం లభించేలా యాజమాన్యం సమర్థంగా ఉండాలి. దీనికోసం మన సాగునీటి వ్యవస్థ ప్రస్తుత పనితీరు, కీలక అంశాలు వంటివి తెలుసుకోవాలి. నీటి కేటాయింపు, విడుదల వంటి వాటికి సంబంధించి ముందస్తు ప్రణాళిక తయారు చేయాలి. పనితీరును మెరుగుపరచడంలోనూ వార్షిక ఆచరణాత్మక ప్రణాళిక ఉపయోగపడుతుంది. మన సాగునీటి వ్యవస్థ పనితీరును క్రమం తప్పకుండా సమీక్షిద్దాం. |
| **స్వయం యాజమాన్యం** | సాగునీటి సంఘాల యాజమాన్య సంఘ సభ్యులందరూ టెరిటోరియల్ కాన్‌స్టిట్యుయెన్సీగా ఎంపిక అవుతారు. వీళ్ళు సంఘానికి బాధ్యత వహించి జవాబుదారిగా ఉంటారు. తోటి రైతులకు సరైన సమయంలో, తగినంత నీరు అందేలా చూడాలి. దానికోసం అందరం కలిసి పనిచేసి నీటి అవసరాలకు, నీటి విడుదల, పంపిణీ కాలవల మరమ్మతు, నిర్వహణకు వార్షిక ప్రణాళిక తయారు చేయాలి. ఇది మనం వసూలు చేసే నీటి రుసుం పన్ను ద్వారా చేపట్టవచ్చు. బాగా పని చెయ్యటానికి అవసరమైన వ్యవస్థలు, విధానాలు, నియమాలను రూపొందించుకుందాం. క్రమశిక్షణతో కూడుకున్న పనికోసం, మనకు అందుబాటులో ఉన్న నీటి వనరుల మౌలిక సదుపాయాల నుంచి సాధ్యమయినంత ప్రయోజనం పొందటం కోసం వీటిని అనుసరిద్దాం. |
| **సాంకేతిక విజ్ఞానం అవలంబన , కొత్తవి** | రైతులు మనల్ని యాజమాన్య సంఘ సభ్యులుగా నామినేట్ చేశారు. మనందరి ప్రయోజనం కోసం మనమంతా కలిసి పనిచేయాలి. టిసి, సాగునీటి సంఘ స్థాయిలలో మన అవసరాల గురించి ఆలోచిద్దాం. వీటికి మనందరం కలిసి పరిష్కారాలు ఆలోచించగలమా? కొన్ని పనులను సాగునీటి సంఘ స్థాయిలో సభ్యులందరూ కలిసి చేపట్టాలి. ఇటువంటి వాటిని గుర్తించి కలిసి పనిచెయ్యగలమా? ముందుగా సాగునీటి సంఘ సభ్యులందరికీ నీళ్ళు అందేలా, కాలవ చివరి భూములకు ఎటువంటి సమస్యా లేకుండా చూద్దాం.నీటిని పంచుకోటానికి గల మార్గాలను కూడా కనుగొనాలి. బిందు సేద్యం , తుంపర సేద్యం వంటివి చేపట్టాలి. మరమ్మతు, నిర్వహణ పనులకు వనరులు సమీకరించుకోవాలి. మన సమస్యలను పరిష్కరించుకోటానికి కొత్త దారులను కనుక్కుందాం. |

## ఒక్కొక్క వర్గంలోని సూచిక

| సూచికల వర్గం | సూచికల జాబితా |
|---|---|
| **భాగస్వామ్యం, నిరంతర చర్చ** | ❖ యాజమాన్య కమిటీ సమావేశాల సంఖ్య<br>❖ వార్షిక సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సాగునీటి సంఘ సభ్యుల సంఖ్య, శాతంలో<br>❖ పనులలో పారదర్శకత (గోడమీద తాజా వివరాలు రాస్తుండటం) |
| **పనితీరు** | ❖ ప్రతి మిలియన్ క్యుబిక్ ఫీట్ నీటికి సాగు అయిన విస్తీర్ణం<br>❖ రెండవ పంట కింద విస్తీర్ణం<br>❖ నీటి తీరువా వసూలు<br>❖ అదనపు వనరుల సమీకరణ |
| **స్వయం యాజమాన్యం** | ❖ రికార్డులు ఎప్పటికపుడు రాస్తుండటం<br>❖ నీటి పన్నుకి కలిసి అంచనా వేయడం<br>❖ నీటి విడుదల షెడ్యూల్ తయారీ<br>❖ వారాబంది అమలు<br>❖ కాలవ చివర ప్రాంతాలు, రైతులకు తగినంత నీళ్ళు అందటం<br>❖ వైరుధ్యాల పరిష్కారం<br>❖ నిర్వహణ, మరమ్మతు పనుల అమలు |
| **సాంకేతిక విజ్ఞానం అవలంభన, కొత్తవి** | ❖ నీటి యాజమాన్యం, వనరుల సమీకరణ, నీళ్ళు పంచుకోవటం, ఉమ్మడి చర్యలు, పంటల విధానాలు(శ్రీవరి , ఆరుతడి పంటలు, పళ్ళ తోటలు మొదలైనవి) కాలవల నీరు, భూగర్భ జలాలను కలిసి వాడటం వంటి వాటిల్లో కొత్త పద్ధతులు |

# క్రమం తప్పని సమావేశాలు (యాజమాన్య కమిటీ సమావేశాలు)



## సూచిక యొక్క ప్రాముఖ్యత

- యాజమాన్య కమిటీ అన్నది సాగునీటి సంఘాలకు కార్యనిర్వాహక వర్గం. మనం సంఘానికి బాధ్యత వహించి, దానికి జవాబుదారీగా ఉండాలి. తోటి రైతులకు సకాలంలో, తగినంత మొత్తంలో నీళ్ళు అందేలా చూడాలి. దీనికోసం అందరం కలిసి పనిచేసే నీటి అవసరాలకు, నీటి విడుదలకు, పంపిణీ కాలవల మరమ్మతు, నిర్వహణలకు వార్షిక ప్రణాళిక తయారు చేయాలి.
- క్రమం తప్పకుండా సమావేశమై, అవసరాలు, సమస్యలు చర్చించి అందరం కలిసి పరిష్కారాలను గుర్తించాలి. అన్నీ అంశాలు చర్చించు కోటానికి, సభ్యులందరికి ప్రస్తుత పరిస్థితి తెలియటానికి, నిర్ణయాలు తీసుకోవటంలో పాల్గొనటానికి సమావేశాలు ఉపయోగపడతాయి. బాగా పని జరుగుతున్న సమయంలో మరింత తరచుగా సమావేశమవుదాం.
- మనందరం రకరకాల పనుల వత్తిడితో ఉంటాం. కాబట్టి అనుకున్న ప్రదేశానికి, అనుకున్న సమయానికి సభ్యులందరు హాజరయితే అందరి సమయం ఆదా అవుతుంది.

## అంచనా వేయడానికి ప్రామాణికాలు

| | |
|---|---|
| ఎరుపు | ఒకసారి లేదా అస్సలు సమావేశం కాకపోవడం |
| నీలం | పంట కాలంలో సమావేశాలు |
| పసుపు | ఎనిమిది సమావేశాలు |
| ఆకుపచ్చ | ప్రతి నెల సమావేశాలు (12 సమావేశాలు) |

## త్రైమాసిక గ్రేడింగ్ పట్టిక

| త్రైమాసికం | ఎరుపు | నీలం | పసుపు | ఆకుపచ్చ |
|---|---|---|---|---|
| ఏప్రిల్-జూన్ 1వ త్రైమాసికం | | | | |
| జులై-సెప్టెంబరు 2వ త్రైమాసికం | | | | |
| అక్టోబరు-డిసెంబరు 3వ త్రైమాసికం | | | | |
| జనవరి-మార్చి 4 వ త్రైమాసికం | | | | |

## సమావేశాలలో హాజరు (వార్షిక సర్వసభ్య సమావేశాలలో పాల్గొంటున్న రైతుల శాతం)



### అంచనా వేయడానికి ప్రామాణికాలు

| | |
|---|---|
| ఎరుపు | 30 శాతం కంటే తక్కువ రైతులు పాల్గొన్నారు |
| నీలం | 31-50 శాతం రైతులు పాల్గొన్నారు |
| పసుపు | 51 శాతం రైతులు పాల్గొన్నారు |
| ఆకుపచ్చ | 61 శాతం కంటే ఎక్కువ రైతులు పాల్గొన్నారు |

### సూచిక యొక్క ప్రాముఖ్యత

- మనం సాగునీటి సంఘ సభ్యులకు, టెరిటోరియల్ కాన్స్టిట్యూయెన్సీ సభ్యులను ఎన్నుకున్నాం. వాళ్ళ పనిని ఆర్ధం చేసుకుని, చర్చలలో పాల్గొందాం. మన సమస్యలను వివరించి సకాలంలో, తగినంత నీరు అందించటానికి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాలు కనుగొనేలా సహకరిద్దాం. అందరం ఒకే వేదిక మీద కలవటానికి వార్షిక సర్వసభ్యుల సమావేశం ఒక అవకాశం కల్పిస్తుంది. దీనిని సమర్ధంగా ఉపయోగించుకుందాం.
- అందరం కలిసి నిర్ణయం తీసుకుంటే సాగునీటి సంఘంలో సామ రస్యం నెలకొంటుంది,మన సాగునీటి వ్యవస్థ సమర్ధంగా పనిచేస్తుంది
- సమావేశాలకు నూరు శాతం సభ్యులు హాజరయ్యేలా చూద్దాం, అప్పుడు ముఖ్యమైన నిర్ణయాలకు విస్తృత ఆమోదం ఉంటుంది

### త్రైమాసిక గ్రేడింగ్ పట్టిక

| త్రైమాసికం | ఎరుపు | నీలం | పసుపు | ఆకుపచ్చ |
|---|---|---|---|---|
| ఏప్రిల్-జూన్<br>1వ త్రైమాసికం | | | | |
| జులై-సెప్టెంబరు<br>2వ త్రైమాసికం | | | | |
| అక్టోబరు-డిసెంబరు<br>3వ త్రైమాసికం | | | | |
| జనవరి-మార్చి<br>4 వ త్రైమాసికం | | | | |

# పనులలో పారదర్శకత - గోడల మీద తాజా వివరాలు రాస్తుండడం



## సూచిక యొక్క ప్రాముఖ్యత

- భాగస్వామ్య యాజమాన్యం అంటే ఒక్క టిసి సభ్యులే కాకుండా గ్రామస్తులందరికీ నిధులు, నీటి పన్నులు, పనులకు ఖర్చుకు సంబంధించి ఆర్థిక, భౌతిక వివరాలన్నీ తెలిసి ఉండాలి.
- ప్రతి గ్రామంలో ఉమ్మడి ప్రదేశంలో సమాచారాన్ని ప్రదర్శించేలా సాగునీటి సంఘ సభ్యులు చర్యలు తీసుకోవాలి. ఇందులో మైనర్, సబ్ మైనర్‌వారిగా పనులు, లబ్ధిదారులు, వివరాలు, నీటి పన్ను చెల్లింపులు, మొత్తం ఖర్చు వంటివి ఉండాలి. తాజా వివరాలు ఎప్పటికప్పుడు ఇందులో పొందుపరుస్తూ ఉండాలి. కమిటీ వార్షిక సర్వసభ్య సమావేశాల్లో ఈ వివరాలు చదవాలి. దీనివల్ల అందరికి రికార్డుల నిర్వహణ సరిగా ఉందని తెలుస్తుంది. సంఘ ప్రస్తుత పరిస్థితి గురించి తెలుస్తుంది.
- దీనివల్ల పరస్పర నమ్మకం, విశ్వాసం ఏర్పడి సంబంధాలు బలపడతాయి. రైతులకు మనం జవాబుదారిగా ఉండాలన్న భావనను కూడా ఇది కలుగ చేస్తుంది.

## అంచనా వేయడానికి ప్రామాణికాలు

| | |
|---|---|
| ఎరుపు | సాగునీటి సంఘ రైతులకు ఆర్థిక వివరాలు తెలియవు |
| నీలం | ఆర్థిక సమాచారం టిసి సభ్యులకు మాత్రమే తెలుసు |
| పసుపు | ఆర్థిక సమాచారాన్ని సాగునీటి సంఘ రైతులందరి కోసం ఉమ్మడి ప్రదేశంలో ప్రదర్శించి ఉంచడం |
| ఆకు పచ్చ | ఖర్చు వివరాలను వార్షిక సర్వసభ్య సమావేశంలో చదివారు, తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉమ్మడి ప్రదేశంలో రాసి ఉంచటం, సామాజిక తనిఖీ నిర్వహించడం, సాగునీటి సంఘ రైతులందరికీ అన్నీ విషయాలు తెలిసి ఉండటం |

## త్రైమాసిక గ్రేడింగ్ పట్టిక

| త్రైమాసికం | ఎరుపు | నీలం | పసుపు | ఆకుపచ్చ |
|---|---|---|---|---|
| ఏప్రిల్-జూన్ 1వ త్రైమాసికం | | | | |
| జులై-సెప్టెంబరు 2వ త్రైమాసికం | | | | |
| అక్టోబరు-డిసెంబరు 3వ త్రైమాసికం | | | | |
| జనవరి-మార్చి | | | | |

# ప్రతి మిలియన్ క్యూబిక్ ఫీట్‌కి సాగు అయ్యే విస్తీర్ణం




## సూచిక యొక్క ప్రాముఖ్యత

- వ్యవసాయాన్ని మెరుగుపరిచి దాని నుంచి రైతులకు మరింత ఆదాయం వచ్చేలా చెయ్యటానికి సాగునీటి మౌలిక సదుపాయాలను ఏర్పరిచారు. వీటిని ఎలా వినియోగించుకుంటున్నామో సాగునీటి సంఘాలుగా మనకు తెలిసి ఉండాలి. ప్రతి ప్రాజెక్టుకి స్థిరీకరించిన ఆయకట్టు ఉంటుంది. మన సభ్యులందరికీ నీళ్ళు అందుతున్నాయా? ఎంత ప్రాంతం సాగులో ఉంది?
- నీటి వినియోగాన్ని, ఒక యూనిట్ నీటికి వచ్చే ప్రతిఫలాలను కూడా అర్ధం చేసుకోవాలి. అంతే నీటితో ఎక్కువ విస్తీర్ణాన్ని సాగు చేయటం ద్వారా రాష్ట్రంలోని ఎన్నో సాగునీటి సంఘాలు ఒక యూనిట్ నీటికి ఎక్కువ ప్రతి ఫలాలు పొందగలుగుతున్నాయి. అంటే కొన్ని సాగు నీటి సంఘాలు మెరుగైన నీటి యాజమాన్యం, నీటి బడ్జెటింగ్, నీటి పంపిణీలను చేపట్టగలుగుతున్నాయి. మన డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ ద్వారా ఎంత ప్రతిఫలం వస్తోందో అర్ధం చేసుకుందాం.
- మెరుగైన నీటి పంపిణీ, నీటి యాజమాన్యం, పంటల విధానం ద్వారా దీనిని సాధించవచ్చు.

## అంచనా వేయడానికి ప్రామాణికాలు

| | |
|---|---|
| ఎరుపు | డ్యూటీ 5 కంటే తక్కువ |
| నీలం | డ్యూటీ 5-8 |
| పసుపు | డ్యూటీ 8-10 |
| ఆకుపచ్చ | డ్యూటీ 10 కంటే ఎక్కువ |

## త్రైమాసిక గ్రేడింగ్ పట్టిక

| త్రైమాసికం | ఎరుపు | నీలం | పసుపు | ఆకుపచ్చ |
|---|---|---|---|---|
| ఏప్రిల్-జూన్<br>1వ త్రైమాసికం | | | | |
| జులై-సెప్టెంబరు<br>2వ త్రైమాసికం | | | | |
| అక్టోబరు-డిసెంబరు<br>3వ త్రైమాసికం | | | | |
| జనవరి-మార్చి<br>4 వ త్రైమాసికం | | | | |

# రెండవ పంట కింద విస్తీర్ణం



## అంచనా వేయడానికి ప్రామాణికాలు

| | |
|---|---|
| ఎరుపు | స్థిరీకరించిన ఆయకట్టులో 25 శాతం కంటే తక్కువ |
| నీలం | స్థిరీకరించిన ఆయకట్టులో 26-50 శాతం |
| పసుపు | స్థిరీకరించిన ఆయకట్టులో 51-85 శాతం |
| ఆకుపచ్చ | స్థిరీకరించిన ఆయకట్టులో 80 శాతం కంటే ఎక్కువ |

## సూచిక యొక్క ప్రాముఖ్యత

- అందుబాటులో ఉన్న నీటిని సార్వా (ఖరీఫ్)లోనే కాక దాళ్వా (రబీ)లో కూడా ఉపయోగించుకోగలగాలి. ఎంతమంది రైతులు, ఎంత ప్రాంతంలో రబీ పంటలు సాగుచేస్తున్నారో తెలుసుకుందాం. మెరుగైన నీటిని యాజమాన్యం, వార్షిక ఆపరేషనల్ ప్రణాళిక ద్వారా నీటి వినియోగాన్ని ఖచ్చితంగా మెరుగు పరచగలం.
- రబీ పంటలకు ముందుగానే ప్రణాళిక, నీటి బడ్జెటింగ్ తయారు చేసుకుంది. దీనివల్ల ఎక్కువ ప్రాంతం సాగులోకి వస్తుంది. పంటల సాంధ్రత పెరుగుతుంది. అందుబాటులో ఉన్న నీటితో వచ్చే ప్రతిఫలాలు పెరుగుతాయి. దీనిని క్రమం తప్పకుండా అంచనా వేసుకుందాం.
- నీటి అవసరాన్ని తగ్గించి రెండవ పంట కింద విస్తీర్ణాన్ని పెంచటానికి దోహదపడే పంటల గురించి ఆలోచించవచ్చు. దీనివల్ల అంతిమంగా మొత్తం ప్రతి ఫలాలు పెరుగుతాయి.

## త్రైమాసిక గ్రేడింగ్ పట్టిక

| త్రైమాసికం | ఎరుపు | నీలం | పసుపు | ఆకుపచ్చ |
|---|---|---|---|---|
| ఏప్రిల్-జూన్<br>1వ త్రైమాసికం | | | | |
| జులై-సెప్టెంబరు<br>2వ త్రైమాసికం | | | | |
| అక్టోబరు-డిసెంబరు<br>3వ త్రైమాసికం | | | | |
| జనవరి-మార్చి<br>4 వ త్రైమాసికం | | | | |

# నీటి పన్ను వసూలు



## అంచనా వేయడానికి ప్రామాణికాలు

| | |
|---|---|
| ఎరుపు | వసూలు చేయవలసిన దాంట్లో 50 శాతం కంటే తక్కువ |
| నీలం | వసూలు చేయవలసిన దాంట్లో 51-75 శాతం |
| పసుపు | వసూలు చేయవలసిన దాంట్లో 76-95 శాతం |
| ఆకుపచ్చ | వసూలు చేయవలసిన దాంట్లో 95 శాతం కంటే ఎక్కువ |

## సూచిక యొక్క ప్రాముఖ్యత

- ❖ అవసరమైన ఆర్థిక వనరులను సమీకరించుకుని, నిర్వహించుకునే సామర్థ్యం సాగునీటి సంఘాలకు ఉండాలి. నిరంతరం అవసరమయ్యే నిర్వహణ, మరమ్మతు ఖర్చులకు గాను నీటి పన్నుని ప్రాథమిక ఆర్థిక వనరుగా ఆంధ్రప్రదేశ్ రైతు యాజమాన్య సాగునీటి విధాన చట్టం కల్పించింది.
- ❖ సాగునీటి సంఘాలుగా మనం ముందు ఎంత పన్ను వసూలు కావలసి ఉందో నిర్ధారించుకుని, తరువాత పన్ను వసూలు మొదలు పెట్టాలి. నీటి తీరువా మొత్తం వసూలు చేయగలిగితే మన సాగునీటి వ్యవస్థ బాగా పనిచేసేలా చూసుకోటానికి తగినన్ని నిధులు వస్తాయి. ప్రతి సాగునీటి సంఘ సభ్య రైతు ఎంత నీటి పన్ను చెల్లించాలో తెలియటానికి వాళ్ళు పండిస్తున్న పంటలకు సంబంధించి ఖచ్చితమైన రికార్డు ఉండాలి. ఈ రికార్డు ఆధారంగా ప్రతి పంట కాలంలో నీటి పన్ను వసూలు చేయవచ్చు.టిసిలోని ప్రతి ఒక్క సభ్యులు నీటి పన్ను పూర్తిగా వసూలు చేయటానికి సహాయపడాలి.
- ❖ వేయదలుచుకున్న పంటల ఆధారంగాముందుగానే పన్ను వసూలుచేయటం వల్ల భాగస్వామ్య యాజమాన్యం ద్వారా సాగునీటి వ్యవస్థ నుంచి మెరుగైన ప్రతిఫలాలు సాధించటానికి సాగునీటి సంఘ సభ్యులు నిబద్ధులై ఉంటారు.

## త్రైమాసిక గ్రేడింగ్ పట్టిక

| త్రైమాసికం | ఎరుపు | నీలం | పసుపు | ఆకుపచ్చ |
|---|---|---|---|---|
| ఏప్రిల్-జూన్<br>1వ త్రైమాసికం | | | | |
| జులై-సెప్టెంబరు<br>2వ త్రైమాసికం | | | | |
| అక్టోబరు-డిసెంబరు<br>3వ త్రైమాసికం | | | | |
| జనవరి-మార్చి<br>4 వ త్రైమాసికం | | | | |

# అదనపు వనరుల సమీకరణ



## అంచనా వేయడానికి ప్రామాణికాలు

| | |
|---|---|
| ఎరుపు | సమీకరించ లేదు |
| నీలం | పన్ను మొత్తంలో 20 శాతం వరకు |
| పసుపు | పన్ను మొత్తంలో 20-50 శాతం వరకు |
| ఆకుపచ్చ | పన్ను మొత్తంలో 50 శాతం కంటే ఎక్కువ |

## సూచిక యొక్క ప్రాముఖ్యత

- మన భూమిని మెరుగుపరచుకుని, అత్యధిక ప్రతిఫలం పొందటానికి సాగు నీటి వ్యవస్థ ఒక అవకాశాన్ని కల్పించింది. మన మనుగడ వ్యవసాయం మీద ఆధారపడి ఉంది. వ్యవసాయంలో ఆధారపడదగిన నీటి లభ్యత ఒక ముఖ్యమైన వనరు. కాబట్టి నీళ్ళు క్రమం తప్పకుండా అందేలా చూసుకోవటం ముఖ్యం. వీనికి సాగునీటి వ్యవస్థ అంటే కాలవ, డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్‌లు బాగా పనిచేస్తుండేలా చూసుకోవాలి. ప్రభుత్వం ఒక వనరుని ఏర్పాటు చేసి దాని యాజమాన్య బాధ్యతను సాగునీటి సంఘానికి ఇచ్చింది. డిస్ట్రిబ్యూటర్ / చిన్న స్ట్రక్చర్లు/నెట్‌వర్క్‌ల నిర్వహణ, యాజమాన్యం కోసం ఒక సొంత నిధిని ఏర్పాటు చేసుకోటానికి కార్యక్రమం దారి చూపింది.వినియోగదారుల నుంచి నీటి పన్ను వసూలు చేయటంతో పాటు మన దగ్గరున్న వనరుల నుంచి ఒక ప్రత్యేక నిధిని సమకూర్చుకుందాం.
- అదనపు వనరులు సమీకరించుకోటానికి మనకు అందుబాటులో ఉన్న మార్గాలను చర్చించుకుందాం. పండ్ల తోటలు, పచ్చగడ్డి పెంపకం, రోడ్డు పన్ను, చేపలు పట్టే హక్కు అమ్మకం, కలిసి అమ్ముకోవటం, సభ్యత్వ రుసుం, కలిసి ఉత్పాదకాల కొనుగోలు వంటివి కొన్ని ఉదాహరణలు. వనరులు సమకూర్చుకోటానికి వీటిమీద పనిచేద్దాం.

## త్రైమాసిక గ్రేడింగ్ పట్టిక

| త్రైమాసికం | ఎరుపు | నీలం | పసుపు | ఆకుపచ్చ |
|---|---|---|---|---|
| ఏప్రిల్-జూన్<br><br>1వ త్రైమాసికం | | | | |
| జులై-సెప్టెంబరు<br><br>2వ త్రైమాసికం | | | | |
| అక్టోబరు-డిసెంబరు<br><br>3వ త్రైమాసికం | | | | |
| జనవరి-మార్చి<br><br>4 వ త్రైమాసికం | | | | |

# రికార్డులు ఎప్పటికప్పుడు రాస్తుండటం



## అంచనా వేయడానికి ప్రామాణికాలు

| | |
|---|---|
| ఎరుపు | రికార్డులు ఏమీ రాయటం లేదు |
| నీలం | రికార్డులు అప్పుడప్పుడు రాస్తున్నారు |
| పసుపు | రికార్డులు రాస్తున్నారు గాని, ప్రతి నెలా వెంటనే రాయడం లేదు |
| ఆకుపచ్చ | ఎప్పటికప్పుడు రాస్తున్నారు, యంఐఎస్ రిపోర్టు తయారీకి వాడుకుంటున్నారు |

## సూచిక యొక్క ప్రాముఖ్యత

❖ అన్ని రికార్డులు సకాలంలో పూర్తి చేయటం మంచిది. తరువాత ఎప్పుడో రికార్డులు రాయటం అన్నది మన ప్రగతికి అవరోధం. రికార్డులు సరిగా రాస్తున్నారని, వివిధ పనులకు అయిన ఖర్చు వివరాలు సమావేశంలో ప్రతి ఒక్కరికీ తెలియాలి. ఇది క్రమశిక్షణకు సంబంధించిన విషయం, మనందరం క్రమశిక్షణతో ఉందాం.

❖ రికార్డులు అంటే పనులకు సంబంధించిన రికార్డులు, ఆర్థిక సంబంధ రికార్డులు

❖ పనులు, ఎంత ప్రాంతం, పని కల్పించిన తేదీలు, స్లక్చర్లు / పనుల వల్ల లబ్ధిపొందిన వారి జాబితా వంటివి రికార్డులలో ఉండాలి.

## త్రైమాసిక గ్రేడింగ్ పట్టిక

| త్రైమాసికం | ఎరుపు | నీలం | పసుపు | ఆకుపచ్చ |
|---|---|---|---|---|
| ఏప్రిల్-జూన్<br>1వ త్రైమాసికం | | | | |
| జులై-సెప్టెంబరు<br>2వ త్రైమాసికం | | | | |
| అక్టోబరు-డిసెంబరు<br>3వ త్రైమాసికం | | | | |
| జనవరి-మార్చి<br>4 వ త్రైమాసికం | | | | |

# నీటి పన్నుకి కలిసి అంచనా వేయడం



## అంచనా వేయడానికి ప్రామాణికాలు

| | |
|---|---|
| ఎరుపు | పన్ను అంచనా వేయడంలో టిసి సభ్యులు పాల్గొనలేదు. ఆ పంట కాలంలో ఎంత వసూలు చేయాలో సభ్యులకు తెలియదు |
| నీలం | పంట కోతకి ముందు శాఖ / కార్యదర్శి పన్ను అంచనా వేశారు |
| పసుపు | టిసి సభ్యులకు ఎంత వసూలు చేయాలో తెలుసు. కానీ పన్ను అంచనా వేయడంలో పాల్గొనలేదు |
| ఆకుపచ్చ | ముందుగానే సాగునీటి సంఘం, సభ్యులు కలిసి పన్ను అంచనా వేశారు |

## సూచిక యొక్క ప్రాముఖ్యత

- వ్యవస్థ నిర్వహణ, మరమ్మతు సాగునీటి సంఘం బాధ్యత. దీనికి తగినన్ని నిధులు అవసరం. దీనిని ప్రధానంగా నీటి పన్ను ద్వారా సమకూర్చుకోవాలి. ప్రభుత్వం మనకు ఒక వనరు కల్పించి ఇచ్చింది, దీని యాజమాన్య బాధ్యత మనం చేపట్టాలి. మన జీవనోపాధులు - వ్యవసాయం దీనిమీదే ఆధారపడి ఉన్నాయి కాబట్టి ఇది ఎంతో ముఖ్యం. మన తోటి రైతులు పండించే పంటల ఆధారంగా నీటి పన్ను అంచనా వేయడంలో సాగునీటి సంఘ సభ్యులుగా మనందరి బాధ్యత. నీటి పన్నుని సరిగా అంచనా వేసి ఆ తరువాత వసూలు చేయడం ద్వారా క్రమం తప్పకుండా నిర్వహణ, మరమ్మతు పనులు చేయటానికి తగినన్ని నిధులు సమకూర్చుకోవచ్చు. ప్రాథమిక పెట్టుబడి ప్రభుత్వం చేసింది. ఇప్పుడు సాగునీటి సంఘం పరిధిలోని వ్యవస్థ యాజమాన్యం, నిర్వహణ బాధ్యత మనం చేపట్టాలి. టిసి సభ్యులైన మనం సాగునీటి సంఘాల ద్వారా ఎన్నుకోబడిన ప్రతినిధులం, అదీకాక మనమూ గ్రామస్తులమే. మనకి మన ప్రాంతం తెలుసు. రైతులు తెలుసు. ప్రతి క్షేత్రం సందర్శించి వేయబోయే పంటల ఆధారంగా పన్ను అంచనా వేయడంలో అందరం పాల్గొని మొత్తం ఎంత పన్ను వసూలు కావాలో అంచనా వేద్దాం. దీనివల్ల పంట కోత తరువాత ప్రతి ఒక్క రైతు నుంచి నీటిపన్ను వసూలు చేయడం తేలిక అవుతుంది. అప్పుడు మన వ్యవస్థ నిర్వహణ, మరమ్మతులకు అవసరమైన నిధులు మన దగ్గర ఉంటాయి.

## త్రైమాసిక గ్రేడింగ్ పట్టిక

| త్రైమాసికం | ఎరుపు | నీలం | పసుపు | ఆకుపచ్చ |
|---|---|---|---|---|
| **ఏప్రిల్-జూన్**<br><br>**1వ త్రైమాసికం** | | | | |
| **జులై-సెప్టెంబరు**<br><br>**2వ త్రైమాసికం** | | | | |
| **అక్టోబరు-డిసెంబరు**<br><br>**3వ త్రైమాసికం** | | | | |
| **జనవరి-మార్చి**<br><br>4 వ త్రైమాసికం | | | | |

# నీటి విడుదల ప్రణాళిక



## సూచిక యొక్క ప్రాముఖ్యత

- కాలవలు, డిస్ట్రిబ్యూటరీలు, మైనర్‌ల నెట్‌వర్క్‌ల ద్వారా సాగునీటి శాఖ మనకు నీరు అందచేస్తోంది. అందరికీ నీళ్ళు అందించటానికి శాఖ ఒక నీటి విడుదల షెడ్యూలు, క్యాలెండరును తయారు చేస్తుంది. మన పరిధిలోని నీటి యాజమాన్యం మన బాధ్యత. సాగునీటి శాఖ సహాయంతో ప్రతి సబ్ డిస్ట్రిబ్యూటర్, మైనర్ నీటి విడుదల షెడ్యూలు తయారు చేసి ఉమ్మడి ప్రదేశంలో ప్రదర్శిద్దాం. దీనివల్ల రైతులందరికీ షెడ్యూలు తెలుస్తుంది.ప్రణాళిక ప్రకారం షెడ్యూలుని పాటించటం అన్నిటికంటే ముఖ్యమైంది. లస్కర్లు, నీరు గంటిల సహాయంతో ఈ దిశగా కృషి చేద్దాం. అందరికీ షెడ్యూలు ప్రకారం సకాలంలో నీళ్ళు అందటానికి మనం నియమాలను ఉల్లంఘించకూడదు. ఈ క్రమశిక్షణ వల్ల ఎవరికీ కొరత రాకుండా మనకు నీళ్ళు అందేలా చెయ్యటానికి దోహదపడుతుంది.
- ప్రధాన కాలవ నుంచి నీళ్ళు ఎప్పుడు వదులుతారో తెలుసుకోటానికి మనం సాగునీటి సిబ్బందిని నిరంతరం కలుస్తూ ఉందాం.

## అంచనా వేయడానికి ప్రామాణికాలు

| | |
|---|---|
| ఎరుపు | ప్రణాళిక తయారు చేయలేదు, నీటి విడుదల షెడ్యూల్ గురించి రైతులకు తెలియదు |
| నీలం | ప్రణాళిక తయారు చేశారు, సగం వరకు దాని ప్రకారమే అమలు చేశారు |
| పసుపు | నీటి విడుదలలో అనుకున్న దాంట్లో 15 శాతం వరకు తేడాలు |
| ఆకుపచ్చ | నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించి, ఆ విధంగా అమలు పరిచారు |

## త్రైమాసిక గ్రేడింగ్ పట్టిక

| త్రైమాసికం | ఎరుపు | నీలం | పసుపు | ఆకుపచ్చ |
|---|---|---|---|---|
| ఏప్రిల్-జూన్ 1వ త్రైమాసికం | | | | |
| జులై-సెప్టెంబరు 2వ త్రైమాసికం | | | | |
| అక్టోబరు-డిసెంబరు 3వ త్రైమాసికం | | | | |
| జనవరి-మార్చి 4 వ త్రైమాసికం | | | | |

# వారబంది అమలు



## సూచిక యొక్క ప్రాముఖ్యత

- ❖ తన పరిధిలోని నీరు, సాగునీటి వ్యవస్థ యాజమాన్య బాధ్యత సాగునీటి సంఘానిది. మనందరికి పంటకు నీళ్ళు కావాలి. మనందరికి నీటి షెడ్యూలు తెలిసి ఉంటే దాని ప్రకారం పొలం పనులు చేసుకుంటాం. రైతులందరికీ ఒకేసారి నీళ్ళు అవసరమవుతాయని, దీనివల్ల అనేక వైరుధ్యాలు తలెత్తుతాయని మనకు తెలుసు.అందరం కలిసి ఒక వారబంది ప్రణాళిక తయారు చేసి ఉమ్మడి ప్రదేశంలో ప్రదర్శిద్దాం.దీనివల్ల రైతులందరికి నీళ్ళు పెట్టుకునే వంతు తమకు ఎప్పుడు వస్తుందో తెలిసి ఆ ప్రకారంగా పొలం పనులు చేసుకుంటారు. వారబంది ప్రణాళిక తమకు చేసేటప్పుడు సాగునీటి శాఖ సిబ్బంది (ఎఇఇ)ని కూడా భాగస్వామ్యం చేయటం ముఖ్యం. అప్పుడు ప్రధాన కాలవలో నీటి విడుదల ప్రకారం మనం ప్రణాళిక తయారు చేసుకోవచ్చు.
- ❖ మనకు ఎంత నీరు అందుబాటులో ఉందో తెలుసు. కాబట్టి ఖరీఫ్‌లోనే కాక రబీ పంటలలో కూడా వారబంది మెరుగైన ప్రణాళికకు సహాయపడుతుంది. తోటి రైతులు పంట నష్టపోయే అవకాశాలను వారబంది తగ్గిస్తుంది. అందరం కలిసి వారబంది ప్రణాళికలు తయారు చేద్దాం

## అంచనా వేయడానికి ప్రామాణికాలు

| | |
|---|---|
| ఎరుపు | నీరు అందుబాటును బట్టి నిరంతరం ప్రవహిస్తుండడం |
| నీలం | నీటి పంపిణీకి పచారిక ఏర్పాట్లు |
| పసుపు | తేదీల వారీ షెడ్యూలు తయారు చేసి ప్రదర్శించారు, కాని దానిని ఎప్పుడోగాని పాటించరు |
| ఆకుపచ్చ | తేదీల వారి షెడ్యూలు తయారు చేసి, ప్రదర్శించారు, సాగు నీటి సంఘం దానిని అనుసరిస్తోంది |

## త్రైమాసిక గ్రేడింగ్ పట్టిక

| త్రైమాసికం | ఎరుపు | నీలం | పసుపు | ఆకుపచ్చ |
|---|---|---|---|---|
| ఏప్రిల్-జూన్ 1వ త్రైమాసికం | | | | |
| జులై-సెప్టెంబరు 2వ త్రైమాసికం | | | | |
| అక్టోబరు-డిసెంబరు 3వ త్రైమాసికం | | | | |
| జనవరి-మార్చి 4 వ త్రైమాసికం | | | | |

# కాలవ చివర సమస్యలు, కాలవ చివర భూములకు తగినంత నీరు అందటం



## సూచిక యొక్క ప్రాముఖ్యత

- ముందుగా కాలవ చివర భూములను, తగినత నీరు అందని రైతులను గుర్తిద్దాం. వారి పంటలకు కూడా తగినంత నీళ్ళు అందేలా చూడటం మన ప్రాధమిక కర్తవ్యం.దీనిని ఉమ్మడి ప్రణాళిక, సక్రమమైన వారబం షెడ్యూలు అవసరం. నియమాలను ఉల్లంఘించి నీళ్ళు తీసుకోకుండా క్రమశిక్షణతో మసలటం ఎంతో కీలకం. ఆయకట్టు రైతులందరికినీళ్ళు అందేలా చూడటానికి అందరం కలిసి పనిచేద్దాం.
- కొంతమంది రైతులు నియమాలను ఉల్లంఘించి స్ట్రక్చర్లను ధ్వంసం చేసి నీళ్ళు తీసుకుంటారు, లేదా అనధికారికంగా ఎత్తిపోతలకు పాల్పడతారు. మనం దరం కలిసి పనిచేసి ఇటువంటి మీద నిఘా ఉంచి, అదుపు చేసి కాలవ చివర రైతులకు కూడా నీళ్ళు అందేలా చేద్దాం. కాలవ చివర రైతులకు కూడా నీళ్ళు అందేలా చేద్దాం. కాలవ చివర భూములను, ఆ ప్రాంత రైతుల సమస్యలను గుర్తించటానికి ప్రత్యేక సమావేశం జరిపి పని మొదలుబెడదాం. దీనికి సంబంధించి నియమాలను రూపొందించు కుందాం.

## అంచనా వేయడానికి ప్రామాణికాలు

| | |
|---|---|
| ఎరుపు | గుర్తించిన కాలవ చివర భూములలో 50 శాతం వరకు నీళ్ళు అందలేదు, లేదా సరిపడా నీళ్ళు అందలేదు |
| నీలం | గుర్తించిన కాలవ చివర భూములలో 51-75 శాతానికి సరిపడ నీళ్ళు అందాయి |
| పసుపు | గుర్తించిన కాలవ చివర భూములలో 75-90 శాతానికి సరిపడా నీళ్ళు అందాయి |
| ఆకుపచ్చ | గుర్తించిన కాలవ చివర భూములలో 90 శాతానికి నీళ్ళు అందాయి |

## త్రైమాసిక గ్రేడింగ్ పట్టిక

| త్రైమాసికం | ఎరుపు | నీలం | పసుపు | ఆకుపచ్చ |
|---|---|---|---|---|
| ఏప్రిల్-జూన్<br>1వ త్రైమాసికం | | | | |
| జులై-సెప్టెంబరు<br>2వ త్రైమాసికం | | | | |
| అక్టోబరు-డిసెంబరు<br>3వ త్రైమాసికం | | | | |
| జనవరి-మార్చి<br>4 వ త్రైమాసికం | | | | |

# వైరుధ్యాల పరిష్కారం



## అంచనా వేయడానికి ప్రామాణికాలు

| | |
|---|---|
| ఎరుపు | వైరుధ్యాలు ఉన్నాయి, పరిష్కరించలేదు |
| నీలం | వైరుధ్యాలు ఉన్నాయి, చర్చించారు కానీ పరిష్కరించలేదు |
| పసుపు | వైరుధ్యాలు ఉన్నాయి, చర్చించారు, పాక్షికంగా పరిష్కరించారు |
| ఆకుపచ్చ | వైరుధ్యాలు లేవు, యాజమాన్య కమిటీ (టిసి సభ్యులు) అన్ని సమస్యలను పరిష్కరించారు. |

## సూచిక యొక్క ప్రాముఖ్యత

- నేల సమతల, కాలవ వాలు వంటి హైడ్రాలిక్ పారామీటర్ల ఆధారంగా సాగునీటి శాఖ ఆయకట్టు ప్రాంతాన్ని స్థిరీకరించింది. అందరి రైతులకు తగినంత నీరు, సకాలంలో అందేలా చూసే ఉద్దేశంతో ఇలా చేశారు. కొన్ని ప్రాంతాలలో కొంతమంది రైతులు నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పరచి నీటిని అక్రమంగా ఎత్తిపోతల ద్వారా వాడుకుంటున్నారని మనకి తెలుసు. ఇది రైతుల మధ్య వైరుధ్యాలకు దారి తీస్తోంది. ప్రతి టిసి కింద రైతులతో చిన్న ఉప కమిటీ ఏర్పాటు చేసి నిఘా ఉంచాలి. అన్ని వైరుధ్యాలను సాగునీటి సంఘం చర్చిస్తుంది. ఈ వైరుధ్యాలను పరిష్కరించటానికి సాగునీటి సభ్యులతో ఒక ఉప కమిటీని ఏర్పాటు చేద్దాం. దీనికి మనందరం కలిసి పనిచేయాలి, క్రమశిక్షణతో పనిచేసే నిబద్ధత ఉండాలి. నీటి వైరుధ్యాలకు సంబంధించిన అంశాలను చర్చించటం మొదలు పెడదాం, వాటి పరిష్కారానికి ఉమ్మడి చర్యలు చేపడదాం.

## త్రైమాసిక గ్రేడింగ్ పట్టిక

| త్రైమాసికం | ఎరుపు | నీలం | పసుపు | ఆకుపచ్చ |
|---|---|---|---|---|
| ఏప్రిల్-జూన్ 1వ త్రైమాసికం | | | | |
| జులై-సెప్టెంబరు 2వ త్రైమాసికం | | | | |
| అక్టోబరు-డిసెంబరు 3వ త్రైమాసికం | | | | |
| జనవరి-మార్చి 4 వ త్రైమాసికం | | | | |

# నిర్వహణ, మరమ్మతు ప్రణాళిక



## సూచిక యొక్క ప్రాముఖ్యత

- సాగునీటి వ్యవస్థ సరిగా పనిచేయటం మన వ్యవసాయానికి ఎంతో కీలకం అని మన అందరికి తెలుసు. నిర్వహణ, మరమ్మతుల బాధ్యతను ఆం.ప్ర. రైతు యాజమాన్య సాగునీటి వ్యవస్థ చట్టం సాగునీటి సంఘాలకు అప్పగించింది. స్థానిక స్థాయిలో మంర మ్మతు పనులు సకాలంలో జరిగేలా చూడగలరు కాబట్టి డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ ఎల్లవేళలా పనిచేస్తూ ఉంటుంది.
- నిర్వహణకు మనకింద తక్కువ డిస్ట్రిబ్యూటరీలు / మైనర్లు ఉంటాయి. వీటికిసంబంధి ంచి చర్చించి, కార్యాచరణ అంశాలను గుర్తించగలమా? అవసరమైనప్పుడల్లా నిర్వహణ , మరమ్మతు పనులు చేపట్టే బాధ్యతలను ప్రతి ఒక్క టిసి సభ్యు లు తీసుకోవాలి.ము ందుగానే నిర్వహణ, మరమ్మతు ప్రణాళికలు తయారు చేసి వర్షాకాలానికి ముందే వాటిని అమలు చేయాలి
- ఈ పనులు చేయటానికి కొత్త విధానాలను కనుగొనగలమా? మైనర్లో కొంతమేరకు బాధ్యత వహించటానికి ఒక కుటుంబాన్ని గుర్తించడం ఒకటి ముందుగా అనుకున్న తేదీన సాగునీటి సంఘ సభ్య రైతులందరూ శ్రమదానం చేయటం మరొకటి. సొంతం గా లస్కర్లను నియమించుకోవటం ఇంకొకటి.
- సాగునీటి సంఘం నిధులను పెంపొందించుకునేందుకు కూడా కృషి చేద్దాం. దీనివల్ల ప్రభుత్వ సహకారం కోసం ఎదురు చూడకుండా సకాలంలో నిర్వహణ, మరమ్మతు పనులను పూర్తి చేయగలుగుతాం.

## అంచనా వేయడానికి ప్రామాణికాలు

| | |
|---|---|
| ఎరుపు | నిర్వహణ, మరమ్మతు ప్రణాళిక లేదు, పనులేమీ చెయ్యలేదు |
| నీలం | నిర్వహణ, మరమ్మతు ప్రణాళిక లేదు, కానీ సభ్యులు పనులు చేశారు |
| పసుపు | నిర్వహణ, మరమ్మతు ప్రణాళికను సాగునీటి శాఖ తయారు చేసింది, సభ్యులు పనులు చేశారు |
| ఆకుపచ్చ | నిర్వహణ, మరమ్మతు ప్రణాళికను సాగునీటి సంఘం తయారు చేసింది, వర్షాకాలం లోపు పనులు పూర్తి చేశారు |

## త్రైమాసిక గ్రేడింగ్ పట్టిక

| త్రైమాసికం | ఎరుపు | నీలం | పసుపు | ఆకుపచ్చ |
|---|---|---|---|---|
| ఏప్రిల్-జూన్<br>1వ త్రైమాసికం | | | | |
| జులై-సెప్టెంబరు<br>2వ త్రైమాసికం | | | | |
| అక్టోబరు-డిసెంబరు<br>3వ త్రైమాసికం | | | | |
| జనవరి-మార్చి<br>4 వ త్రైమాసికం | | | | |

# సాంకేతిక విజ్ఞానం అవలంబన / కొత్తవి



## అంచనా వేయడానికి ప్రామాణికాలు

| | |
|---|---|
| ఎరుపు | చర్చించలేదు, అమలు చేయలేదు |
| నీలం | కొత్త పద్ధతులను చర్చించారు, ప్రవేశపెట్టారు |
| పసుపు | కొత్త పద్ధతులను చర్చించారు, ప్రవేశపెట్టారు, శాతంలో అవలంబించారు |
| ఆకుపచ్చ | కొత్త పద్ధతులను చర్చించారు, ప్రవేశపెట్టారు, శాతంలో అవలంబించారు |

## సూచిక యొక్క ప్రాముఖ్యత

- సాగునీటి సంఘం స్థానిక ప్రజల సంస్థ. స్థానిక భూములు (ఎత్తు పల్లాలు), ప్రజలు దీనికి బాగా తెలుసు. మన ప్రాంతపు మన అవసరాలు, సమస్యలు, ప్రాధాన్యతలు మనకి తెలుసు. మనందరం కలిసి కూర్చుని నీటి పంపిణీ, నీటి యాజమాన్యానికి సంబంధించి మన అవసరాలను చర్చించుకుని స్థానిక పరిష్కారాలను కనుగొందాం.నీళ్ళు పంచుకోవటానికి, నిర్వహణ, మరమ్మతు, పనులకు, అదనపు వనరులు సమీకరించుకోటానికి, కాలవ చివర భూముల రైతుల సమస్యలు పరిష్కరించడానికి అనువైన మార్గాలను కనుగొందాం. నీటి ఆడిట్, ముందుగానే పంటల ప్రణాళిక, వాటర్ బడ్జెటింగ్, నీళ్ళు ఆపి - వదులుతుండడం వంటి పనులను చేపట్టగలమా? పంటల దిగుబడులు పెంచటానికి కూడా కొత్త పద్ధతులను నేర్చుకుందాం. వరిలో శ్రీ పద్ధతి, కూరగాయల సాగు, కొత్త పంటలు, బిందు సేద్యం వంటి వాటి ద్వారా నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది, నీటి నుంచి, భూమి నుంచి వచ్చే ప్రతి ఫలాలు పెరుగుతాయి.
- ఈ అంశాలను మన సమావేశాలలో చర్చించటం మొదలు పెట్టాలి.

## త్రైమాసిక గ్రేడింగ్ పట్టిక

| త్రైమాసికం | ఎరుపు | నీలం | పసుపు | ఆకుపచ్చ |
|---|---|---|---|---|
| ఏప్రిల్-జూన్<br>1వ త్రైమాసికం | | | | |
| జులై-సెప్టెంబరు<br>2వ త్రైమాసికం | | | | |
| అక్టోబరు-డిసెంబరు<br>3వ త్రైమాసికం | | | | |
| జనవరి-మార్చి<br>4 వ త్రైమాసికం | | | | |

# ప్రామాణికాల స్కోరును క్రోడీకరించటం

| క్ర.స. | వివరణ | 1వ త్రైమాసికం ఏప్రిల్-జూన్ | 2వ త్రైమాసికం జులై-సెప్టెంబరు | 3వ త్రైమాసికం అక్టోబరు-డిసెంబరు | 4వ త్రైమాసికం జనవరి-మార్చి |
|---|---|---|---|---|---|
| 1. | క్రమం తప్పని సమావేశాలు (యాజమాన్య కమిటీ సమావేశాలు) | | | | |
| 2. | సమావేశాలలో హాజరు (వార్షిక సర్వసభ్య సమావేశాలలో పాల్గొంటున్న రైతుల శాతం) | | | | |
| 3. | పనులలో పారదర్శకత - గోడల మీద తాజా వివరాలు రాస్తుండటం | | | | |
| 4. | ప్రతి మిలియన్ క్యూబిక్ ఫీట్‌కి సాగు అయ్యే విస్తీర్ణం | | | | |
| 5. | రెండవ పంట కింద విస్తీర్ణం | | | | |
| 6. | నీటి పన్ను వసూలు | | | | |
| 7. | అదనపు వనరుల సమీకరణ | | | | |
| 8. | రికార్డులు ఎప్పటికప్పుడు రాస్తుండటం | | | | |
| 9. | నీటి పన్నుకి కలిసి అంచనా వేయడం | | | | |
| 10. | నీటి విడుదల ప్రణాళిక | | | | |
| 11. | వారబంది అమలు | | | | |
| 12. | కాలవ చివరి సమస్యలు, కాలవ చివర భూములకు తగినంత నీరు అందటం | | | | |
| 13. | వైరుధ్యాల పరిష్కార& | | | | |
| 14. | నిర్వహణ, మరమ్మతు ప్రణాళిక | | | | |
| 15. | సాంకేతిక విజ్ఞానం అవలంబన / కొత్తవి | | | | |

# పనితీరును మెరుగు పరచటానికి తీసుకోవలసిన తదుపరి చర్యలు

| నెలలు | భాగస్వామ్యం, చర్చ | పనితీరు | స్వయం యాజమాన్యం | సాంకేతిక విజ్ఞానం అవలంబన, కొత్తవి |
|---|---|---|---|---|
| **1వ త్రైమాసికం** | | | | |
| ఏప్రిల్ | | | | |
| మే | | | | |
| జూన్ | | | | |
| **2వ త్రైమాసికం** | | | | |
| జూలై | | | | |
| ఆగస్టు | | | | |
| సెప్టెంబరు | | | | |
| **3వ త్రైమాసికం** | | | | |
| అక్టోబరు | | | | |
| నవంబరు | | | | |
| డిసెంబరు | | | | |
| **4వ త్రైమాసికం** | | | | |
| జనవరి | | | | |
| ఫిబ్రవరి | | | | |
| మార్చి | | | | |